ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -154 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 8 సెప్టెంబర్ 2025

# ఆకాశంలో అద్భుతం

- భారత్‌లో ప్రారంభమైన సంపూర్ణ చంద్రగ్రహణం..!
- ఆదివారం రాత్రి 11 గంటలకు మొదలు
- టెలీస్కోప్‌ల ద్వారా ఆసక్తిగా వీక్షించిన ప్రజలు
- అవగాహన కల్పించిన నిపుణులు

2లో.





# ఆసియా కప్ హాకీ
# విజేత భారత్

## ఫైనల్లో దక్షిణ కొరియాపై గెలుపు

**రాజ్‌గిర్ (బిహార్) :** ఆసియా కప్ హాకీలో ఎనిమిదేండ్ల టైటిల్ నిరీక్షణకు తెరపడింది. ఆదివారం బిహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన మెన్స్ హాకీ ఆసియా కప్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ దక్షిణ కొరియాపై 4-1తో భారత్ ఘన విజయం సాధించింది. రికార్డు స్థాయిలో నాల్గో సారి ఆసియా కప్ చాంపియన్‌గా నిలిచిన టీమ్ ఇండియా..2026 హాకీ ప్రపంచకప్‌కు అర్హత సాధించిన తొలి ఆసియా జట్టుగా నిలిచింది.మిగతాది 2లో...

# సూపర్ సిక్స్
# సూపర్ హిట్...




## ఈ నెల 10న అనంతపురంలో కూటమి పార్టీల భారీ సభ

**హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**15 నెలల పాలన విజయాలను ప్రజలకు వివరించేలా ఏర్పాట్లు**

**అధికారంలోకి వచ్చాక మూడు పార్టీల మొదటి ఉమ్మడి సభ**

**రాష్ట్రవ్యాప్తంగా తరలిరానున్న కూటమి శ్రేణులు**

**అనంతపురం సెప్టెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు తొలిసారిగా ఉమ్మడి బహిరంగ సభను నిర్వహించబోతున్నాయి. ఎన్నికల హామీ అయిన 'సూపర్ సిక్స్' పథకాల అమలు విజయవంతం కావడంతో, ఈ విజయాన్ని ప్రజలతో పంచుకునేందుకు భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. మిగతాది 2లో...





# రేపు ఉపరాష్ట్రపతి ఎన్నిక

## నేడు ప్రతిపక్ష ఎంపీలకు మాక్ పోలింగ్

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్:**
ఉపరాష్ట్రపతి ఎన్నికకు రేపు (మంగళవారం) పోలింగ్ జరగనుంది. ఇందులో భాగంగా నేడు (సోమవారం) ప్రతిపక్ష ఎంపీలకు మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 9న జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే విధానంపై సోమవారం ప్రతిపక్ష ఎంపీలకు వివరించనున్నారు.మిగతాది 2లో...

# ఏపీలోనూ సంవిత్ స్కూల్ ఏర్పాటు చేయండి



**కర్ణాటకలోని శ్రీ ఆదిచుంచనగిరి క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి నారా లోకేశ్..**

**పీఠాధిపతి నిర్మలానందనాథ మహాస్వామిజీతో లోకేశ్ ప్రత్యేక భేటీ**

**పేద విద్యార్థులకు ఉచిత విద్యనందించే సంవిత్ పాఠశాలల గురించి ఆసక్తి**

**ఏపీలోనూ సంవిత్ స్కూల్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి**

**మంత్రి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి అంగీకరించిన పీఠాధిపతి**

మాండ్య
ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని సందర్శించారు. 18 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం జ్ఞానానికి, భక్తికి, సేవకు చిహ్నం. ఈ సందర్భంగా క్షేత్రంలోని శ్రీ కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మిగతాది 2లో...

# ఆ వార్తల్లో నిజం లేదు

**జీఎస్‌టీపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం**

**సెప్టెంబర్ 22 నుంచి కొత్త ప్రయోజనాలని వైరల్ మెసేజ్**

**ఆ వార్తల్లో నిజం లేదన్న కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు**

**వినియోగించుకోని సెస్ క్రెడిట్, ఐటీసీపై వదంతులు**

**అధికారిక ప్రకటనలనే నమ్మాలని ప్రజలకు సూచన**

గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్‌టీ)కు సంబంధించి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న ఒక సందేశంపై కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) తీవ్రంగా స్పందించిందిమిగతాది 2లో...




# ఇది ప్రభుత్వ హత్యే

## : పారిశుద్ధ్య కార్మికుడి మృతిపై కేటీఆర్ ఫైర్



**ములుగులో పారిశుద్ధ్య కార్మికుడి ఆత్మహత్య**

**ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని కేటీఆర్ తీవ్ర విమర్శ**

**సీఎం రేవంత్, మంత్రి సీతక్క నైతిక బాధ్యత వహించాలని డిమాండ్**

ములుగు **సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్:**
ములుగు జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేశ్ ఆత్మహత్య ఘటన తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. నెలల తరబడి జీతాలు అందకపోవడంతో మనస్తాపానికి గురై ఓ కార్మికుడు ప్రాణాలు తీసుకోవడం 'ప్రభుత్వ హత్య' కిందకే వస్తుందని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.మిగతాది 2లో...

# నాదీ భరోసా

## ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి

**సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు**

**బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు**

**అనర్హత వేటుపై తదుపరి కార్యాచరణపై కీలక చర్చలు**

**సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో పెరిగిన రాజకీయ ఉత్కంఠ**

**సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్:**
తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ అనర్హత నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆదివారం జరిగిన ఈ భేటీలో తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.
బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు తొలుత ఎమ్మెల్యేలు వారం రోజుల గడువు కోరారు. ఆ గడువు ముగియడంతో తదుపరి కార్యాచరణను నిర్ణయించుకునేందుకు వారంతా ముఖ్యమంత్రిని కలిశారు.మిగతాది 2లో...



# ఆకాశంలో అద్భుతం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్:



ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రపంచవ్యాప్తంగా భారత్‌తో పాటు అనేక దేశాల్లో చంద్రగ్రహణం కనిపించింది. భారత్‌లో ఆదివారం రాత్రి 9.56 గంటలకు ఇది ప్రారంభమైంది. ఇక ఇదేరోజు రాత్రి 11 గంటలకు 'సంపూర్ణ చంద్రగ్రహణం' మొదలైంది. ఇది తర్వాతి రోజు (సోమవారం) ఉదయం 12.22 గంటలకు ఇదీ వీడనున్నది. అంటే 82 నిమిషాల పాటు పూర్తిగా భూమి నీడలోనే చంద్రుడు ఉండనున్నాడు. అయితే ఈ గ్రహణాన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తున్నారు. అలాగే సోమవారం ఉదయం 2:25 గంటలకు చంద్రగ్రహణం వీడనున్నది. సూర్యుడు, భూమి, చంద్రుడు ఒకే సరళరేఖపై వచ్చినప్పుడు ఈ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. కాగా ఈ చంద్రగ్రహణాన్ని చూసేందుకు పెద్దలు, చిన్నారులు ఆసక్తి కనబర్చారు. టెలిస్కోప్‌ల ద్వారా ఈ దృశ్యాన్ని వారు వీక్షించారు. కాగా నిపుణులు, హేతువాదులు ఈ చంద్రగ్రహణం గురించిన అసలు విషయాలను వివరిస్తూ అపోహలను తొలగించే ప్రయత్నాలు చేశారు. వారికి అవగాహనను కల్పించారు. కాగా ఆసియా, పశ్చిమ ఆస్ట్రేలియాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం.. ఐరోపా, ఆఫ్రికా, తూర్పు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పాక్షిక చంద్రగ్రహణం కనిపించింది.

# ఆసియా కప్ హాకీ విజేత భారత్




(మొదటి పేజి తరువాయి)

2003, 2007, 2017 ఆసియా కప్ విజేతగా నిలిచిన భారత్ 2025లోనూ టైటిల్‌ను కైవసం చేసుకుంది. గ్రూప్ దశ నుంచి అజేయ రికార్డుతో చెలరేగిన హాకీ ఇండియా.. అజేయ చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్లో ఆట మొదలైన తొలి నిమిషంలోనే గోల్ కొట్టిన సుఖ్‌జిత్ సింగ్ భారత్‌ను 1-0తో ముందంజలో నిలిపాడు. దిల్‌ప్రీత్ సింగ్ 28వ, 45వ నిమిషంలో కండ్లుచెదిరే ఫీల్డ్ గోల్స్ నమోదు చేయటంతో మూడో క్వార్టర్ ఆట ముగిసేసరికి భారత్ 3-0తో. నిలిచింది. 50వ నిమిషంలో రోహిదాస్ అమిత్ పెనాల్టీ కార్నర్‌ను గోల్ మలిచి భారత్ ఆధిక్యం 4-0కు పెంచాడు. 51వ నిమిషంలో ఊరట గోల్ సాధించిన దక్షిణ కొరియా 1-4తో రన్నరప్‌గా నిలిచింది. అంతకముందు మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో చైనాపై మలేషియా 4-1తో విజయం సాధించింది.

# రేపు ఉపరాష్ట్రపతి ఎన్నిక

(మొదటి పేజి తరువాయి)

ఆ తర్వాత సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో 'మాక్ పోల్' నిర్వహిస్తారు. రాత్రి 7:30 గంటలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రతిపక్ష ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 9న జరిగే ఎన్నికల్లో అధికార ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, ఇండియా బ్లాక్ ఉమ్మడి ప్రతిపక్ష అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి మధ్య ప్రత్యక్ష పోటీ జరగనుంది. ఈసారి బరిలో ఉన్న ఇద్దరు అభ్యర్థులూ దక్షిణ భారతదేశానికి చెందినవారే కావటం గమనార్హం. తమిళనాడు నుంచి రాధాకృష్ణన్, తెలంగాణ నుంచి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికను ప్రతిపక్షాలు సైద్ధాంతిక యుద్ధంగా పేర్కొన్న విషయం విదితమే.

**బీజేపీ రెండు రోజుల వర్క్‌షాప్**

బీజేపీ తన ఎంపీలతో రెండ్రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాప్ ఆదివారంనాడిక్కడ ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్ ప్రారంభం కాగానే.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకువచ్చిన ప్రధాని మోడీని సభ్యులు ప్రశంసలతో ముంచెత్తారు. తొలి రోజు ఆదివారం ఈ వర్క్‌షాప్‌లో 2027 నాటికి అభివృద్ధి దిశగా భారత్, సోషల్ మీడియాను ఎంపీలు సమర్థవంతంగా వినియోగించడం.. ఈ రెండు ప్రధాన అంశాలపై చర్చించారు. అలాగే వ్యవసాయం, రక్షణ, ఇంధనం, విద్య, రైల్వేలు తదితర కమిటీలతో ఈ ఎంపీలు సమావేశం కానున్నారు. రెండో రోజు సోమవారం జరిగే వర్క్ షాప్‌లో ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎంపీలకు వివరించి, మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు.

**రేపే ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్**

ఉపరాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఉన్న రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పిసి మోడీ మాట్లాడుతూ మంగళవారం పార్లమెంట్ హౌస్‌లోని వసుధలోని రూమ్ నెంబర్ ఎఫ్-101లో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. "ఓట్ల లెక్కింపు అదే రోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుంది. ఆ తరువాత వెంటనే ఫలితం ప్రకటిస్తారు" అని రాజ్యసభ సెక్రెటేరియట్ తెలిపింది. పార్లమెంట్ హౌస్‌లో పోలింగ్ ఏర్పాట్లను ఉపరాష్ట్రపతి ఎన్నిక రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పిసి మోడీ చేస్తున్నారని వివరించింది. ఉపరాష్ట్రపతికి జరిగే ఎన్నికల్లో పార్లమెంటు ఉభయ సభల సభ్యులు ఓటు వేయనున్నారు. 17వ ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎలక్టోరల్ కాలేజీలో రాజ్యసభకు ఎన్నికైన 233 మంది సభ్యులు (ప్రస్తుతం ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి), రాజ్యసభకు నామినేటెడ్ 12 మంది సభ్యులు, లోక్‌సభకు ఎన్నికైన 543 మంది సభ్యులు (ప్రస్తుతం ఒక స్థానం ఖాళీగా ఉంది) ఉంటారు. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 788 మంది సభ్యులు ఉండగా, ప్రస్తుతం 781 మంది ఎంపీలు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**అభ్యర్థులిద్దరూ దక్షిణాదివారే**

సి.పి రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన బీజేపీ నేత. ఆయన ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి. 2011 జులైలో సుప్రీంకోర్టు నుంచి పదవీ విరమణ చేసిన సుదర్శన్ రెడ్డి (79) నల్లధనం కేసుల దర్యాప్తులో అలసత్వం చూపినందుకు అప్పటి కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ అనేక మైలురాయి తీర్పులకు ప్రసిద్ధి చెందిన అనుభవజ్ఞుడైన న్యాయనిపుణుడు. మావోయిస్టులతో పోరాడటానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నియమించిన సల్వా జుడుమ్‌ను కూడా ఆయన రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విదేశాల్లోని బ్యాంకు ఖాతాల్లో చట్టవిరుద్ధంగా దాచిన లెక్కల్లో లేని డబ్బును తిరిగి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని రెడ్డి ఆదేశించారు

# ఇది ప్రభుత్వ హత్యే : పారిశుద్ధ్య కార్మికుడి మృతిపై కేటీఆర్ ఫైర్

(మొదటి పేజి తరువాయి)

ఈ ఘటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మహేశ్ మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్, ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "కనీసం నెల జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటు. ప్రభుత్వ వైఫల్యం వల్లే మహేశ్ ఆత్మహత్య చేసుకున్నాడు" అని ఆయన అన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణమే రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మహేశ్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు, మహేశ్ మృతిని ప్రమాదంగా చిత్రీకరిస్తూ అధికార పార్టీ నేతలు ఓ వీడియోను ప్రచారం చేస్తున్నారంటూ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు అనుకుని పొరపాటున పురుగుల మందు తాగాడని చెప్పించడం, తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న క్రూరమైన ప్రచారమని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఆదివారం కేటీఆర్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ నేత ఎరువ సతీశ్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి మాధవరావుపల్లిలోని మహేశ్ నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఫోన్‌లో మహేశ్ తల్లితో మాట్లాడి ఓదార్చారు. ఆరు నెలలుగా జీతం రాకపోవడంతో తన కొడుకు... భార్య, నలుగురు ఆడపిల్లలను పోషించలేక తీవ్రంగా మదనపడ్డాడని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. గతంలో వైద్యానికి డబ్బుల్లేక ఓ బిడ్డను కూడా కోల్పోయామని, ఇప్పుడు బకాయిల కోసం అడిగి అవమానం భరించలేక, పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడని ఆమె వాపోయారు.

ఆమె మాటలకు చలించిపోయిన కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మహేశ్ కుమార్తెలకు ఆర్థిక సహాయం అందిస్తామని, రెండు రోజుల్లో సతీశ్ రెడ్డి ద్వారా ఆ సహాయాన్ని చేరవేస్తామని హామీ ఇచ్చారు. జీతాలు రాకపోవడం వల్లే తన మామయ్య ఆత్మహత్య చేసుకున్నాడని, కొందరు వ్యక్తులు బలవంతంగా ఆయనతో పొరపాటున తాగానని వీడియో రికార్డు చేయించారని మృతుడి మేనకోడలు జ్యోతి ఆరోపించడం గమనార్హం.

# ఆ వార్తల్లో నిజం లేదు

(మొదటి పేజి తరువాయి)

సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ కింద కొన్ని కొత్త పరివర్తన ప్రయోజనాలు అమల్లోకి రానున్నాయంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించేదని ఆదివారం స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి నిరాధారమైన వార్తలను ఎవరూ నమ్మవద్దని వ్యాపార, వాణిజ్య వర్గాలకు, సాధారణ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ధరలు తగ్గేందుకు వీలుగా, శ్లాబులను సవరించడం మాత్రమే జరిగిందని స్పష్టం చేసింది.

## వైరల్ సందేశంలో ఏముంది?

సోషల్ మీడియాలో, ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతున్న ఒక అనధికారిక సందేశం వ్యాపారుల్లో తీవ్ర గందరగోళానికి కారణమైంది. సీబీఐసీ చైర్మన్ పేరుతో సర్క్యులేట్ అవుతున్న ఈ సందేశంలో.. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీలో కీలక మార్పులు రాబోతున్నాయని పేర్కొన్నారు. దీని ప్రకారం, వినియోగించని సెస్ క్రెడిట్‌ను వాడుకోవడానికి అవకాశం కల్పిస్తారని, పన్ను మినహాయింపు ఉన్న సరఫరాలపై కూడా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ప్రయోజనాలను అనుమతిస్తారని, అలాగే ధరల సర్దుబాటుకు సంబంధించి సరికొత్త నిబంధనలు తీసుకురానున్నారని ఆ సందేశం సారాంశం. ఈ మార్పులు వ్యాపారులకు ఎంతో లబ్ధి చేకూరుస్తాయని కూడా అందులో పేర్కొనడంతో చాలామంది దీనిపై ఆసక్తి చూపారు.

## సీబీఐసీ అధికారిక ప్రకటన

ఈ తప్పుడు ప్రచారం తమ దృష్టికి రావడంతో సీబీఐసీ వెంటనే రంగంలోకి దిగింది. "సీబీఐసీ చైర్మన్ పేరుతో జీఎస్టీ పరివర్తన ప్రయోజనాలపై ఒక అనధికారిక సందేశం సర్క్యులేట్ అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. సెప్టెంబర్ 22 నుంచి వినియోగించని సెస్ క్రెడిట్, మినహాయింపు సరఫరాలపై ఐటీసీ, కొత్త ధరల సర్దుబాటు నిబంధనలు అమల్లోకి వస్తాయన్న వాదనలు వాస్తవ విరుద్ధం, పూర్తిగా తప్పుదోవ పట్టించేవి" అని తమ ప్రకటనలో స్పష్టం చేసింది. జీఎస్టీకి సంబంధించిన ఏ సమాచారానికైనా కేవలం ప్రభుత్వం జారీ చేసే అధికారిక నోటిఫికేషన్లు, సర్క్యులర్లు, తరచుగా అడిగే ప్రశ్నలు (%ఖీూు%) వంటి వాటిని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని ప్రజలకు, వాణిజ్య, పరిశ్రమల వర్గాలకు సూచించింది.

ప్రస్తుతానికి ప్రభుత్వం అలాంటి సంస్కరణలను అమలు చేసే ఆలోచనలో లేదని సీబీఐసీ తేల్చిచెప్పింది. కాగా, ప్రభుత్వం ఇప్పటికే జీఎస్టీలో నెక్స్ట్-జనరేషన్ సంస్కరణలను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పన్ను రేట్ల వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించింది. గతంలో ఉన్న నాలుగు శ్లాబుల నిర్మాణాన్ని రెండుకు (5%, 18%) తగ్గించింది. 12%, 28% శ్లాబులను రద్దు చేసి, పొగాకు, సిగరెట్లు వంటి విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై 40% ప్రత్యేక రేటును కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో, అనధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్ని నమ్మి వ్యాపారులు అయోమయానికి గురికావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్...

(మొదటి పేజి తరువాయి)

ఈ సభకు అనంతపురం వేదిక కానుంది. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురంలోని ఇంద్రప్రస్థనగర్‌లో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో ఈ సభను నిర్వహించనున్నారు. 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 నెలల తర్వాత కూటమిలోని మూడు పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలి ఉమ్మడి సభ ఇదే కావడంతో దీనికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ తో పాటు బీజేపీ రాష్ట్ర చీఫ్ పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు. గత 15 నెలల తమ పాలనలో సాధించిన విజయాలను, ముఖ్యంగా ఎన్నికల హామీల అమలు తీరును ప్రజలకు వివరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ వివరాలతో పాటు, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, సుపరిపాలన అందించడం వంటి అంశాలను ప్రజల ముందు ఉంచనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యేలా కూటమి నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. 2024 ఎన్నికల్లో 164 స్థానాలతో చారిత్రాత్మక విజయం సాధించిన ఎన్డీఏ కూటమి, తమ ఐక్యతను, పాలన పటిమను చాటిచెప్పేందుకు ఈ సభను ఒక అవకాశంగా భావిస్తోంది.

# నాదీ భరోసా

(మొదటి పేజి తరువాయి)

అయితే, ఈ సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగిలిన తొమ్మిది మంది హాజరయ్యారు. ఇటీవల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ నేపథ్యంలో స్పీకర్ నోటీసులను న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి వివరణ ఇవ్వాలనే అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు ఉన్న మార్గాలపై వారు లోతుగా మంతనాలు జరిపారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఫిరాయింపుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. తమ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఈ భేటీ స్పష్టం చేస్తోంది. తదుపరి ఏం జరగనుందనే విషయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# ఏపీలోనూ సంవిత్ స్కూల్ ఏర్పాటు చేయండి

(మొదటి పేజి తరువాయి)

అనంతరం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా, మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీని మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. అనంతరం మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుండి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నాం అని మఠం నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలి అనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని మంత్రి నారా లోకేశ్ కోరగా పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ అందుకు అంగీకరించారు.

# సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## సంగారెడ్డి జిల్లాలో వైద్య సేవల బలోపేతం పై సమీక్ష.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్

.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ అధికారులతో జడ్పీ కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం లో జిల్లాలో వైద్య , ఆరోగ్య సేవల బలోపేతం పై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. వైద్య సేవల లలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు చేపట్టుతామని మంత్రి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లాలో వైద్య , ఆరోగ్య శాఖ అద్వర్యం లో ఉన్న అన్ని ,పి హెచ్ సి. ల పనితీరు , సిబ్బంది , మందులు అందుబాటులో ఉండేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు . సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సమర్ధవంతంగా సేవలు అందిస్తున్న ,పి హెచ్ సి లను సిహెచ్ సి. లుగా అప్‌గ్రేడ్ చేయటానికి ,ప్రతిపాదనలు తయారుచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు . అవసరమైన చోట కొత్త,పి హెచ్ సి లను ఏర్పాటు





చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు . జిల్లాలో వైద్య సేవల బలోపేతం పై అన్ని చర్యలు చేపట్టుతున్నామన్నారు. అన్ని ఆసుపత్రులలో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెచ్ ఆర్ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టుతున్నామన్నారు .

జిల్లాలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం పై దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు . అన్ని సబ్ సెంటర్ ల నుండి.జి.జి.హెచ్ స్థాయి వరకు అన్ని హాస్పిటల్స్ లలో రోగులకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా వైద్య , ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , జిల్లా వైద్య శాఖాధికారిణి డా. నాగ నిర్మల , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జానాయక్, సిపి ఓ బాలశౌరి , పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# కనిపించడం లేదు



**కుప్పం ప్రతినిది, 07 సెప్టెంబర్.(రిపబ్లిక్ న్యూస్)**
చిన్నపాయప్ప వయసు 63 సం "రాలు. అలియాస్ ( బన్నప్ప ) S/o కాలగుర్ర మునస్వామి, అనే ఇతను గత 3 రోజులు గా కనిపించడం లేదు. చివరిగా ఇతను వైట్ కలర్ షర్ట్,నలుపు రంగు లుంగీ, టవల్ దారించి యున్నారు.అనిమిగనిపల్లి గ్రామం, వెండగంపల్లి పోస్ట్, కుప్పం మండలం,చిత్తూరు జిల్లా.ఇతని ఆచూకీ తెలిపినవారికీ 5000 /- రూపాయలు బహుమానం ఇవ్వబడును.

**- క్రింది నంబర్లకు సంప్రదించండి.**

1.మురుగేష్ - 9900988286 9686993486
2.ఉదయ్ - 9741742337.

# హిందువుల భావాలను కించపరిచే చర్యలు అంగీకారంలేవు - రమాదేవి



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, సెప్టెంబర్7 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో జరిగిన వినాయక శోభాయాత్ర ఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రతి హిందువు మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. మొన్న నందిగామ గాంధీ సెంటర్‌లో వినాయక మండపం వద్ద మాంసాహారం పంచడం, నేడు పరిటాలలో శోభాయాత్రలో దాడులు జరగడం హిందువుల భావాల ను కించపరిచే ప్రయత్నమని విమర్శించారు. "భారతదేశంలో ప్రతి మతానికీ గౌరవం ఉంది. ఇతరుల ధర్మాలను గౌరవించ డం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా పలు సందర్భాల్లో స్పష్టం గా తెలిపారు అని గుర్తు చేశారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే పోలీస్ అధికారులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ దాడిలో గాయపడిన వారికి సానుభూతి తెలుపుతూ, తన ఆరోగ్య కారణాల వల్ల స్వయంగా రాలేకపోయినా, నందిగామ నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు బాధితులకు అండగా నిలవాలని కోరారు.

# ఎరువుల కొరతపై ఆందోళన అవసరం లేదు

## - కలెక్టర్ లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్7 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించి రైతులతో ముచ్చటించారు. పంటలకు ఎరువుల సరఫరా సమృద్ధిగా ఉందని, ఎక్కడా కొరత లేదని భరోసా కల్పించారు.విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, మైలవరం, నందిగామ, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలాల గ్రామాల్లో కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యటించి ఎరువుల పంపిణీ తీరును పరిశీలించారు.రైతులకు ఇంటింటికీ వెళ్లి అధికారులు ఎరువుల వివరాలు, వాడకం, నానో యూరియా ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. "రైతు బాగుంటేనే గ్రామం, రాష్ట్రం, దేశం సుభిక్షం అవుతుంది. ఎరువుల కొరతపై ఆందోళన అవసరం లేదు" అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# విజయవాడ ఉత్సవ్ ఘనంగా







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ పోరంకి మురళి రిసార్ట్స్‌లో ఆదివారం జరిగిన విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం రాజకీయ, సామాజిక ప్రముఖు ల సమక్షంలో ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక సంస్కృతి, సాంప్రదాయా లను ప్రదర్శిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్య చర్చలు జరిగాయి. ప్రజల సమక్షంలో విజయవాడ నగర సాంస్కృతిక వైభవాన్ని ప్రతి బింబించిన ఈ వేడుక సామాజిక సామరస్యానికి వేదికైంది.

# ఆందోళన అవసరం లేదు సమృద్ధిగా ఎరువులు అందుబాటులోనే





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్7 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ డివిజన్‌లో యూరియా సహా ఎరువుల సరఫరా సజావుగా కొనసాగు తోందని ఆర్డీవో కావూరి చైతన్య తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతులకు ఎరువులు సమయానికి అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.
జనజాగృతి కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార, మార్క్‌ఫెడ్ శాఖల అధికారులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రైతులకు అవగాహన కల్పించారు. మైలవరం, తాడేపల్లి, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో రైతులతో సమావేశమైన ఆర్డీవో చైతన్య, ఎరువుల వినియోగం, నానో యూరియా ప్రయోజనాలపై వివరించారు.

# అందని యూరియా

## ఆందోళనలో రైతులు



**మల్లాపూర్ సెప్టెంబర్ 7: (రిపబ్లిక్ న్యూస్)** గ్రామాల్లో యూరియా సంచుల కష్టాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఓ పక్క వరి పంట పొట్ట దశకు వచ్చే పరిస్థితి ఉండటంతో ఈ చాలిచాలని అందని యూరియా సంచుల కోసం అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు. సంచుల కోసం పండుగలు, పబ్బులు, వ్యక్తిగత పనులను సైతం పక్కన బెట్టి యూరియా వచ్చిన కేంద్రాలకు రైతులు వేకువజామునే పరిగెత్తాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. ఆదివారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సిరిపూర్ సహకార సంఘంకు 320 యూరియా సంచులతో కూడిన ఓ లారీ వచ్చింది.
సహకార సంఘం పరిధిలో సిరిపూర్, మొగిలిపేట, నడికుడ గ్రామాలు ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న మూడు గ్రామాలకు చెందిన రైతులు వేకువజామునే కార్యాలయంకు చేరుకొని సంబధిత దరఖాస్తుల జిరాక్స్ ప్రతులతో కార్యాలయం తెరవక ముందే పాటు, చెప్పులు, చీపుర్లు, ఖాళీ మద్యం సీసాలు, చెట్ల కొమ్మలు, ఖాళీ యూరియా సంచులు, పాత బట్టలను క్యూ లైన్లో పెట్టి వేచిఉన్నారు. చివరికి కేవలం రైతుల భూముల పట్టాలను బట్టి ఒకటి, రెండు సంచుల చొప్పున సహకార సంఘ సిబ్బంది అందజేశారు. చేసేది ఏమి లేక చాలా మంది రైతులు నిరాశతో వెనుదిరిగారు.

# విజయవాడలో శుద్ధ జల ప్లాంట్ ప్రారంభం





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్7 (రిపబ్లిక్ న్యూస్):** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 33వ డివిజన్ ముత్యాలంపాడు, సత్యనారాయణపురంలో ఆధునిక ఆర్వో ప్లాంట్‌ను ఏపీ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ డి.జె.పి.ఎన్. రాజు స్వయంగా నిధులు సమకూర్చి, శ్రీ దుర్గా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమ, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ప్రతినిత్యం వేల లీటర్ల శుద్ధ జలం స్థానిక ప్రజలకు

# రైతుల కోసం అన్నదాత పోరాటానికి సిద్ధం అవ్వాలి

## : డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్7 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో "అన్నదాత పోరు" పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 9న నందిగామ పట్టణంలో జరగ బోయే కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సంఘాలు, కార్యకర్తలను ఆయన కోరారు. రాష్ట్రంలో ఎరువుల కేటాయింపులో భారీ అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. మార్క్ ఫెడ్‌కు ఇవ్వాల్సిన 50% ఎరువులను ప్రైవేటు వారికి మళ్లించి, యూరియా బస్తాను 450%-%600 రూపాయలకు విక్రయిస్తున్నారని, దీంతో బస్తాకు 200%-%300 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ స్కామ్ వల్ల దాదాపు 250%-%300 కోట్లు అక్రమంగా దోచుకున్నారని విమర్శించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వ్యవసాయం పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని, పంటలకు మద్దతు ధరలు కల్పించడం లోనూ, నష్టపరిహారాల చెల్లింపులోనూ విఫలమైందని ఆయన పేర్కొన్నారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల కు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందాయని గుర్తుచేశారు.రైతుల పక్షాన ఎల్లప్పుడూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం నాయకులు, నాలుగు మండలాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం... రక్తదానం విలువ వెలకట్టలేనిది

## తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి -బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ సేవల పై ప్రశంసలు

### బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం





**తాండూరు సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**రక్తదానం చేసి ఒకరి ప్రాణాలను కాపాడడం వెలకట్టలేనిదని , రక్తదాన మహా దానమని తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమాన్ని పట్టణంలోని జేబీ హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ రక్త దానంలో సుమారు 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తాన్ని అందజేశారు. అదేవిధంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీని చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ.. యువకులు రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. రక్తదాన మహాదానమని దానిని వెల కట్టలేమని అన్నారు. అలాగే మాజీ గ్రంథాలయ





చైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ.. చిన్ననాటి మిత్రులు ఏకమై నేడు బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువకులు సమాజంలో ఇలాంటి కార్యక్రమాలను చేయాలని అన్నారు. అలాగే బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కూడా వారి జూనియర్స్ కూడా ఇలాంటి కార్యక్రమాలను చేసే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. మరోవైపు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హబీబ్ లాలా, మాజీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగదలి రవి, టిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు యూసుఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేయాలని యువకులకు దిక్సూచిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మోహన్ కృష్ణ గౌడ్, నయూం, గౌరవ అధ్యక్షులు రంజిత్ కుమార్, అధ్యక్షులు ఎం.ఏ మతీన్, ఉపాధ్యక్షులు గాయత్రి, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సంయుక్త కార్యదర్శి విజయానంద్, కోశాధికారి తయాబ్ ఈర్షాద్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ జుబైర్ ఉద్దీన్, అభిషేక్, పద్మావతి, సభ్యులు కిషన్ గోపాల్ రాఠి, సన్ని అగ్రవాల్, సంతోష్ కుమార్, అరుణ్ కుమార్. అభిలాష్ రెడ్డి, భరత్ రెడ్డి,ఎర్రం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలపై మహాసభ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, ప్రతినిధి, సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా 5వ మహాసభను ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్నా భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆదివారం నందిగామ ఎస్‌టియు భవనంలో నిర్వహించింది. పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్మికుల సమస్యలు, పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చ జరిగింది. జిల్లా కార్యదర్శి ఎన్.సి.హెచ్. సుప్రజ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మధ్యాహ్నా భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు, సామాజిక భద్రతా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పథకం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, బడ్జెట్ పెంపు, మౌలిక సదుపాయాల కల్పన, మెనూ ఛార్జీల సవరణ అవసర మని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నికయ్యింది. అందూరి సుశీల అధ్యక్షురాలి గా, ఎన్.సి.హెచ్. సుప్రజ కార్య దర్శిగా, రాజేశ్వరి కోశాధికారిగా ఎన్నికయ్యారు.

# విజయవాడ ఉత్సవ్ కర్టెన్ రైజర్ ఘనంగా





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్7 (రిపబ్లిక్ న్యూస్)** దసరా ఉత్సవాలను పురస్కరిం చుకుని సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు విజయవాడ నగరంలో ప్రతిష్టాత్మకంగా "విజయవాడ ఉత్సవ్" జరుగనుంది. కృష్ణా తీరం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మైదానం, గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో వినోదభరిత సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు, ప్రదర్శనలు నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా జరిగిన కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను పోరంకి మురళీ రిసార్ట్స్‌లో %- MLA% కేశినేని శివనాథ్, %- MLA% బొండా ఉమ, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక వేత్తలు, సినీ-సాంస్కృతిక ప్రముఖులు కలిసి జ్యోతిప్రజ్వల నతో ప్రారంభించారు.ప్రతి సంవత్సరం విజయవాడ ఉత్సవ్ నిర్వహించడమే లక్ష్యం. వలసలు తగ్గి నగరంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు రావాలి %- MLA%కేశినేని శివనాథ్

పర్యాటక రంగ అభివృద్ధికి ప్రోత్సాహం అందించడమే ఉద్దేశం. కళలు, సంస్కృతి, క్రీడలకు వేదికగా ఈ ఉత్సవం నిలుస్తుంది %- MLA% బొండా ఉమ

సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో, ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న ఈ ఉత్సవం నగరానికి, రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# నందిగామలో వైసీపీ అనుబంధ విభాగాల నాయకుల సన్మానం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్7 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మాజీ శాసనసభ్యు లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు పార్టీ నాయకు లతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలకు ఎన్నికైన పలువురు నాయకు లను ఘనంగా సత్కరించారు.

**సన్మానితులు:**

1. పిల్లి జయరాజు – ఎన్టీఆర్ జిల్లా SC సెల్ ప్రధాన కార్యదర్శి
2. పాపట్ల స్వామి SC సెల్ కార్యదర్శి
3. షేక్ మున్నా – జిల్లా ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు
4. షేక్ యాకుబ్ అలీ (కట్టప్ప) – ముస్లిం మైనారిటీ కార్యదర్శి
5. కందుల బుచ్చిరామయ్య – రైతు విభాగం జిల్లా కార్యదర్శి
6. రాయల నరసింహారావు – జిల్లా రైతు విభాగం కార్యదర్శి
7. చలామల శ్రీనివాసరావు – జిల్లా రైతు విభాగం కార్యవర్గ సభ్యులు

ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ "పార్టీ కోసం కృషి చేసే వారికి ఎల్లప్పుడూ సముచిత స్థానం లభిస్తుంది. పదవులు పొందిన వారందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి" అని సూచించారు.

# కరెంటోళ్ళు కంటి రెప్పవాల్చలే...సైనికుల్లా పని చేశారు..శభాష్

## సేవలు భేష్ అనిపించుకోవడం అభినందనీయం -విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)**
కరెంటోళ్ళు కంటి రెప్పవాల్చలే సేవలు భేష్.. సమన్వయంతో సైనికుల్లా పని చేశారు శభాష్..అని అందరినోటా అనిపించుకొనేలా అంకితభావంతో పని చేయడం అభినందనీయం అని జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు. వినాయక నవరాత్రోత్సవాలు ఆరంభం నుండి నిమజ్జనోత్సవం నిర్వహించే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కడికక్కడ సిబ్బంది విగ్రహాలు తరలింపులో జాగ్రత్తలు పాటిస్తూ, అవసరమైన మరమ్మత్తులు గుర్తించి సకాలంలో పూర్తి చేసి విగ్రహాలు తరలింపు, మండపాల ఏర్పాట్లలో సేవలు అందించారని ఎస్ఇ సుదర్శనం తెలిపారు. కోరుట్ల పట్టణంలో నవరాత్రోత్సవాల్లో సుమారు 160 మండపాలలో ఎక్కడా సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రతీ నిర్వాహకులు వరకు విద్యుత్ శాఖ భద్రతా సూచనలు, సలహాలు అందించారన్నారు. గురువారం నుండి శుక్ర, శని, ఆది వారం వరకు నాలుగు రోజులు నిమజ్జనోత్సవాల్లోనే నిమగ్నమై నిద్రాహారాలు మాని నిరంతరాయ సేవలు అందించిన సిబ్బందిని ఎస్ఇ సుదర్శనం అభినందించారు. పట్టణంలో శోభాయాత్ర మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యుత్ సమస్య తలెత్తకుండా పనిచేశారని కొనియాడారు. అవసరమైన




చోట ఇంటర్నెట్, డిష్ కేబుళ్ల తొలగి%శీ%పు, అవసరమైన చోట ఎత్తు స్థంబాలు వేసి తీగలు సరి చేశారని చెప్పారు..విద్యుత్ సిబ్బంది జాకెట్స్, క్యాప్స్ ధరించిన సేవలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎస్ఇ సుదర్శనం, డీఇ మధుసూదన్, వినాయక నవరాతోత్సవాలలో విశేష సేవలు అందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొనియాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో సైనికుల్లా కోరుట్ల ఏడీఇ బి. రఘుపతి, ఏఇలు శ్యామ్, సత్యనారాయణ, సబ్ ఇంజనీర్ లు శశిధర్, ప్రశాంత్, ఫోర్మెన్ రాజవీరు, లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, మిస్కిన్, లైన్ మెన్ వేణు, రమేష్, శ్రీనివాస్, వేణు, తిరుపతి, రమేష్, కిరణ్, రాకేష్ తదితర సిబ్బంది పని చేసి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల, ప్రజల మన్ననలు పొందారు.

# ఎన్‌టీఆర్ జిల్లా - ఎరువుల బులిటెన్

## 2025 సెప్టెంబర్ 07, సాయంత్రం 6 గంటల నాటికి

**విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్7 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు రైతులకు మొత్తం 60,473 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేయబడ్డాయి.

**ప్రస్తుతం జిల్లాలో అందుబాటు లో ఉన్న ఎరువులు:**
యూరియా : 4,818 మెట్రిక్ టన్నులుడీఏపీ : 1,234 మెట్రిక్ టన్నులు
మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ (ఎంవోపీ) : 1,079 మెట్రిక్ టన్నులుఎన్‌పీకే : 11,244 మెట్రిక్ టన్నులుఎస్‌ఎస్‌పీ : 2,014 మెట్రిక్ టన్నులుమొత్తం అందుబాటులో ఉన్న ఎరువులు : 20,390 మెట్రిక్ టన్నులు



# గిరిగేట్ పల్లి మద్యపాన నిషేధం..



**వికారాబాద్:07 సెప్టెంబర్ (రిపబ్లిక్ న్యూస్ )** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 10 11 లో మద్యపానం నిషేధం పై సమావేశం జరిగింది ఈ సమావేశానికి గ్రామ పెద్దలు యువ జన సంఘాలు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వార్డ్ నెంబర్ 10.11. మద్యం అమ్మిన వారికి ఐదు లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. గ్రామంలో మద్యంతో ఎన్నో కుటుంబాలు రోడ్డు పాల్ అవుతున్నాయని అందుకే గ్రామంలో మద్యపానం నిషేధం చేస్తున్నామని మహిళా సంఘాలు యువ జన సంఘాలు ప్రకటన చేశారు. నేటి నుంచి ఎవరి షాపులో మద్యం కనిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తీర్మానం చేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఫారెస్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలు..

### - డీఆర్వో వెంకటరావు



ఆదివారం కాకినాడ జిల్లాలో నిర్వహించిన ఫారెస్ట్ రిక్రూట్మెంట్ ఆఫీసర్ల పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి, పరీక్షలు కన్వీనర్ జె.వెంకటరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఫారెస్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల్లో 18 వేల మంది అభ్యర్థులకు గాను 15,153 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఆదివారం ఉదయం పూట జరిగిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ల పరీక్షలకు 15,447 మంది అభ్యర్థులకు 13,330 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పరీక్షకు 2283 మంది అభ్యర్థులకు గాను 1823 మంది హాజరయ్యారని డీఆర్వో వెంకటరావు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలి సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు.

**మెట్టుపల్లి: సెప్టెంబర్ 7, రిపబ్లిక్ న్యూస్ :-**
మెట్పల్లి 21 వార్డు పద్మశాలి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఇటీవల జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిరాలిగా సిహెచ్ శోభారాణి ని సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం లో మండల ప్రజా పరిషత్ స్కూల్లో స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లఉపాధ్యాయురాలు వారిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు



ఎన్నికైన సందర్భంగా పద్మశాలి వార్డు సంఘ తరపున సంఘ అధ్యక్షులు భీమనాది సత్యన్నారాయణ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు భీమనాతి సత్యనారాయణ ఉపాధ్యక్షులు భీమనాతి చంద్రకాంత్ సెక్రటరీ సామర్ల జగదీశ్వర్ క్యాషియర్ అందే ఉదయ్ కుమార్ నరేందర్ అంజయ్య రవి మధు లక్ష్మణ్ రఘువీర్ తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# సామాజిక సేవలో యువత పాత్ర ఆదర్శనీయం

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు







**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)** సామాజిక సేవలో యువత పాత్ర ఆదర్శనీయమని, సామాజిక సేవతోనే యువతకు గుర్తింపు లభిస్తుందని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని హాజీపూర కింగ్స్ గార్డెన్ లో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సామాజిక కార్యకర్తల సన్మానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో యువత సమాజ సేవలో ముందంజలో ఉందని, అన్ని వర్గాలకు చెందిన యువత కలిసిమెలిసి సమాజ సేవకు కలిసి కదలడం సంతోషకరమన్నారు. సామాజిక సేవతో వచ్చే మానసిక సంతృప్తి వెల కట్టలేనిదన్నారు. యువత కుల మతాలకతీతంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న. సామాజిక సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం సామాజసేవకులకు మంచి ఉత్సాహం అందిస్తుందని అన్నారు. రక్తదానం, పేదలకు సాయంగా నిలవడం, ఆపద సమయంలో అండగా ఉండడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతూన్న సామాజిక సేవకులు తమ స్ఫూర్తిని అలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఫహీమ్, కాంగ్రెస్ నాయకులు నయీమ్, తాజా మాజీ కౌన్సిలర్ ఎండీ సజ్జు, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్దిఖీ, ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, ఇలియాజ్ ఖాన్, మసూద్ అలీ, నజీబుద్దిన్, మిర్జా ముక్రం, ఎండీ సుజాహిత్, జకీర్ హుస్సేన్, ఖలీల్ పాషా, ఎండీ జమిల్, ఎండీ అతిక్, సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు అమీర్ ఖాన్, షాఖాన్, సోషల్ ఆక్టివిటీస్ బ్లడ్ డోనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహా బోగ్ సమాప్తి

### ఎస్టి నుంచి లంబాడ తొలగింపు పై కుట్ర
### ఐక్యమత్యంగా ఉండి అడ్డుకోవాలి
### గోర్ బంజారా నాయకులు..






**తాండూరు సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రావణమాసంలో గిరిజన లంబాడి ఆనవాయితీగా నిర్వహించే మహా బొగ్ సమాప్తి కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకున్నారు. తమ ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్, భవానీ మాతలకు గత 30 రోజుల పాటు భోగ్ పూజలు పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం గిరిజన కుటుంబాలతో కలిసి పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్ లో మహా భోగ్ పూజ కార్యక్రమాన్ని వైభవంగా యజ్ఞ హొమాల పూజా కార్యక్రమాలతో కుటుంబ సభ్యులతో మహా బొగ్ సమాప్తి పూర్తి చేశారు. అనంతరం తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వినాయక గ్రూఫ్స్ చైర్మన్ వర్త్యా విఠల్ నాయక్,గోర్ సిక్వాడి తెలంగాణ కట్మలో, వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రాథోడ్ దీపక్ నాయక్, కార్బరీ పరశురాం, గోర్ సేన డివిజన్ కోఆర్డినేటర్ రాందాస్ నాయక్ తదితరులు మాట్లాడుతూ..ప్రభుత్వం గిరిజన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ మధ్యకాలంలో ఎస్టీల జాబితాలో నుంచి లంబాడీలను తొలగించాలని కొంతమంది కుట్ర చేస్తున్నారని అలాంటి వారి కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. ఐక్యమత్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్బరీ పరశురాం, గోర్ సేన డివిజన్ కోఆర్డినేటర్ రాందాస్ నాయక్, గోర్ సిక్వాడి శోభతి రాథోడ్ అనిల్, గోపాల్, చందర్, గోపాల్ టీచర్, సంతోష్, హీరాసింగ్, చందర్, శంకర్, శ్రీను, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మూట పెల్లి లో వర్షాలకు దెబ్బతిన్న

# రోడ్లు కల్వర్టు మరమ్మాత్తులకు నిధులు విడుదల

### - కలెక్టర్ సత్యప్రసాద్

**రాయికల్ రురల్ సెప్టెంబర్ 7( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల్ జిల్లాలో ఇటీవల ఆగస్టు 30న భారీ వర్షాలకు దెబ్బతిన్న కలవట్లకు రోడ్లకు ప్రభుత్వం 22 లక్షల ఇరవై వేలు ప్రభుత్వం మంజూరు చేసింది జి ఓ నెంబర్ 18 20 21 22 24 ప్రకారం 22. 20 లక్షలు గా మంజూరు ఇచ్చిందని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరియు కలవాట్లు బ్రిడ్జిలు రీపేర్ల కొరకై మంజూరు చేశారు జగిత్యాల్ జిల్లా కలెక్టర్ 22 లక్షల 20వేల గ్రాంట్లు తక్షణమే మారమ్మాత్తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు జగిత్యాల్ నియోజకవర్గం లో రాయికల్ మండలము మూట పెల్లికి రెండు కిలోమీటర్ల రోడుకు లక్ష ఇరవై వేలు మూటపల్లి టు ఇటిక్యాల్ ఇన్ మూటపెల్లి రోడ్డు కల్వర్టు మరమ్మ త్తులు కు రెండు లక్షలు ధర్మాజీపేట గాంధీతండా రోడ్ కొరకు 1. 20 కిలోమీటర్లు 90 000 స్పెషల్ రిపేర్ మూటపెల్లి 2 కిలోమీటర్రోడ్ కొత్తపేట వరకు 180 000,రాజనగర్ ఎస్సీ కాలనీ నుండి 2 కిలోమీటర్లు రోడ్ లక్ష ఇరవై వేలు వస్తాపూర్ లంబాడి తండా కు వస్తాపూర్ 2. 70 కిలోమీటర్లు రోడ్ 2 20000 నిదులు మంజూరు అయ్యాయని వెంటనే పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులకు ఆదేశించారు ఇలా ఉండగా ముటపల్లి బ్రిడ్జి కి మాత్రం నిదులు ఇవ్వాలి అని ఇట్టి బ్రిడ్జి మీదుగా జగన్నాథ్ పూర్ గిరిజన గ్రామానికి బస్సులు రాకపోకలు నిలిచిపోయాయి గిరిజనులనిధుల నుండీ శాశ్వత పరిష్కారం చూపించాలని మూట పెల్లి యువజన నాయకుడు ఏలేటి రాజేందర్రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు





**T. Jeevan Reddy**
Ex. Minister

H.No. 7-6-258, Ashok Nagar
JAGTIAL - 505 327
Dist. Jagtial (T.G.)
Cell : 94400 71330

తేది: 05.09.2025

To
Sri.Adluri Laxman Kumar Garu
Hon'ble Minister for S.C.,S.T & Minority Welfare
Government of Telangana State
Hyderabad

విషయం: జగిత్యాల శాసన సభ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకు రైతులకు పరిహారం అందించేందుకు పంట నష్టం అంచనాలు రూపొందించటంతోపాటు, వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, వంతెన మరమ్మతులు చేపట్టేందుకు చర్యల నిమిత్తం.

ఆర్యా,

ఈ మధ్య August మాసం చివరిలో Telangana రాష్ట్రానికి తాకిన ప్రకృతి వైపరీత్యాలతో కురిసిన అధిక వర్షాలతో వరద తాకిడికి తోడు JAGTIAL జిల్లాకు సంబంధించి అధిక వర్షాల మూలాన, JAGTIAL శాసన సభ నియోజకవర్గానికి సంబంధించి, వందలాది ఎకరాలలో ఇసుక మేటలు వేయడంతో, పంటలు నష్టపోవటానికితోడు, Panchyath Raj మరియు R&B Roads పూర్తిగా Traffic వినియోగానికి లేకుండపోవటానికితోడు, వంతెనలు Road Dams కూడా తెగిపోవుటకుతోడు, Raikal మండలం వస్తాపూర్ లాంటి గ్రామంలో త్రాగునీటి బావి గాజులు కూడా కృంగిపోవుటతో, వివిధ గ్రామాలలో ఒకవైపు Mission Bhagiratha నీరు సక్రమంగా రాకపోవటానికితోడు, స్థానికంగా ఉన్నటువంటి త్రాగునీటి వనరులు దెబ్బతినటంతో ప్రజానీకం ఇబ్బందులకు గురి అవుతున్నారని చెప్పకతప్పదు. వివిధ గ్రామాల్లో Mission Bhagiratha నీరు సక్రమంగా రాలేకపోవుటతో, కేవలం స్థానికంగా ఉన్నటువంటి త్రాగునీటి వనరులపై ఆధారపడుతున్న పరిస్థితులలో స్థానికంగా వినియోగిస్తున్న త్రాగునీటి వనరులకు ప్రత్యేకంగా CLORINATION చర్యలు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవటం అత్యవసరమని చెప్పకతప్పదు.

కావున ఈ పరిస్థితులలో ముఖ్యంగా, వరి పొలాలు, ప్రత్తి చేనులు, మొక్కజొన్న, కూరగాయల తోటల్లో ఇసుక మేటలతో, పంటలు కోల్పోవుటకుతోడు, పంటలలో నీరు నిలువటంతో నష్టపోయిన పంటల అంచనాలను రూపొందించి, అట్టి నష్టపోయిన రైతాంగానికి తక్షణమే పంట నష్టానికి పరిహారం కల్పించుటకు చర్యలు చేపట్టుటకుతోడు, ఈ క్రింద పేర్కొన్న రహదారుల తక్షణ మరమ్మతులకుతోడు శాశ్వత ప్రాతిపదికన పునర్నిర్మాణానికి తగు చర్యలు చేపట్టగలరని మనవి.

1) The connecting Panchayath Raj Road, Bridge between Mootapalli and Kothapet(v), which also connects Mallapur R.M. is fully washed away.
2) Mootapalli and Voddera Colony C.D. Work Road Dam is fully washed away.
3) Mootapalli and Itikyal Road Bridge approach Road is fully washed away.
4) The P.R. connecting Road from Raj Nagar to Aluru R & B Road(via) S.C.Colony the C.D.work Road Dam is fully washed away.
5) Breach of Panchayath Raj Road Vasthapur(v) to Lambadi Thanda of S.T.Habitation of the village Raikal R.M.
6) Breaching of Panchayath Raj Road Gandhi Nagar Thanda S.T.Habitation of Raikal R.M.
7) The connecting R&B Road between Ramajipet and Veerapoor is fully washed away including C.D. work.
8) The Connecting R&B Road C.D.work and approach Road between Ramajipet and Bhupathipur is washed away.
9) The connecting R&B approach Road between Thunguru and Kandlapalli is washed away.
10) The connecting Road between Raikal Mandal Head Quarter to Veerapoor is also fully damaged.

ధన్యవాదములతో..

దీని ప్రతులు:
1) The District Collector, JAGTIAL
2) The E.E. Panchayath Raj, JAGTIAL
3) The E.E. R.W.S., JAGTIAL
4) The E.E. R&B, JAGTIAL

ఇట్లు
(టి.జీవన్ రెడ్డి)
మాజీ మంత్రివర్యులు

## కోరుట్ల పట్టణ సమస్యలపై అసదుద్దీన్ ఓవైసీని కలిసిన ఎంఐఎం నాయకులు

**ఆరోగ్య మంత్రి, జిల్లా కలెక్టర్ లతో ఫోన్ లో మాట్లాడిన ఓవైసీ -ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు, బైతుల్ మాల్ కు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి**

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని పలు సమస్యలను పరిష్కార నిమిత్తం ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు కోరుట్ల ఎంఏ రఫీ అధ్యక్షతన కోరుట్ల ఎంఐఎం పార్టీ నాయకులు ఆదివారం రోజున హైదరాబాద్ లోని దారుసలాం పార్టీ కార్యాలయంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీని కలిశారు. ఈ సందర్భంగా ఎంఏ రఫీ మాట్లాడుతూ కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు సంబంధిత వైద్య నిపుణులు లేనందున ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఆస్పత్రిలో వైద్య నిపుణులు ఎం.ఎస్, ఆర్థో, ఎండి జనరల్ ఫిజీషియన్, ఈఎన్ టి, ఐ స్పెషలిస్ట్, ఇతర వైద్య నిపుణులు లేనందున ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సింది వస్తుందని, ఆస్పత్రిలో ఈసీజీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్, వివిధ డయాగ్నస్టిక్ పరికరాలు, ఇతర పరికరాలు లేనందున ప్రజలకు వైద్య ఖర్చులు భారం అవుతున్నాయని అసదుద్దీన్ ఓవైసీకి తెలిపారు. ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్, సపోర్టింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది లేనందున ఆసుపత్రికి వచ్చిన రోగులకు సరైన సేవలు అదించడంలో చాలా



ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. వెంటనే స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఫోన్ చేసి, కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అవసరం మేరకు వైద్యులను నియమించి, వివిధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ముస్లిం ప్రజల యొక్క బైతుల్ మాల్ కోరుట్ల చారిటీ సంస్థకు సంబంధించిన భవన నిర్మాణం కోరుట్ల గడి బురుజు ఏరియాలో ఇవ్వాలని, దీనికి ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ను ఆయన కోరారు. ఇట్టి సమస్యలను వెంటనే



పరిష్కరిస్తూ బైతుల్మాల్ కోరుట్ల భవన నిర్మాణానికి వెంటనే అనుమతులు జారీ చేయాలని నాంపల్లి ఎంఎల్ఏ ఏంఏం మాజీద్ హుస్సేన్ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఒక వినతి పత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంఏ రఫీ కోరుట్ల పట్టణ ప్రజలకు మరింత సేవలు అందించడానికి తమ వంతు కృషి చేస్తున్న ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసద్ ఓవైసీ, నాంపల్లి ఎంఎల్ఏ మాజీద్ హుస్సేన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ఎంఏ రఫీ తోపాటు కార్యదర్శి అబ్దుల్ వాజిద్, సహాయ కార్యదర్శి అబ్దుల్ రహీం, పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్ సల్మాన్ పాల్గొన్నారు.

### వినాయక నిమజ్జన శోభాయాత్రలో అపశృతి

**మల్లాపూర్:సెప్టెంబర్ 07, రిపబ్లిక్ న్యూస్:**
కన్ను భాగం నుండి దూసుకు వెళ్లిన టపాకాయ మండలంలోని ముత్యంపేటలో రేవంత్ సేన యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన శోభాయాత్రలో టపాకాయలు పేలుస్తుండగా ప్రమాదవశాత్తు చిట్యాల అరవింద్ అనే యువకుడి కన్నులోంచి టపాకాయ దూసుకు వెళ్ళింది. అరవింద్ ను మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాగా పరిస్థితి విషమంగా ఉందని చికిత్స నిమిత్తం నిజామాబాదు కు తరలించారు.




## పసిబిడ్డ ప్రాణాన్ని కాపాడండి

**రాయికల్ పట్టణం. సెప్టెంబర్07.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు చెందిన కట్టెకోల సుధాకర్, నాది ఒక బీద కుటుంబం నేను ఒక బైక్ మెకానిక్ షాప్ లో వర్క్ చేస్తాను నెలనెలా జీతంతో పొట్ట గడవడమే కష్టంగా ఉంటుంది నాకు బిడ్డ పుట్టింది పుట్టింది అని సంతోషం పడేలోపే తాను ఏడు నెలలకు జన్మించడం జరిగింది, ఎనిమిది వందల గ్రాములు మాత్రమే ఉంది సుమారు రెండు నెలల నుంచి మూడు నెలల సమయం పట్టేటట్టు ఉంది తాను బరువు పెరిగి కోలుకోవటానికి డాక్టర్ గారు తన గురించి ఇప్పుడే ఏమి చెప్పలేము బరువు తక్కువగా ఉంది అలాగే కోలుకోవటానికి సమయం పడుతుంది అని అంటున్నారు, నాకు మొదటగా కొడుకు ఇలాగే ఏడు నెలలకి పుట్టి చనిపోయాడు వరంగల్ సివిల్ హాస్పిటల్ వెళ్లి 25 రోజులు వరకు అక్కడ ఉండటం జరిగింది ఇప్పుడు నా బిడ్డను కాపాడటానికి చాలా ఖర్చుతో కూడుకున్నది అని డాక్టర్లు అంటున్నారు అలాగే ఎప్పుడు ఏమి జరుగుతుందో అని కూడా చెప్పలేము అని అంటున్నారు, పెద్ద మనసుతో ఎవరైనా నా యందు దయతలిచి మీకు తోచినంత సహాయం చేయగలరని నా బిడ్డని కాపాడుకోవడానికి మిమ్మల్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను నా బిడ్డని ఆదుకోవాలని వేడుకుంటున్నాను, నా భార్య జగిత్యాల సివిల్ హాస్పిటల్ లో ఉంది నేను నా బిడ్డ జగిత్యాల ఆశ పిల్లల హాస్పిటల్ లో ఉన్నాము నా వంతుగా నా పాపని కాపాడుకోవడానికి నా వంతుగా ప్రయత్నం చేస్తున్నాను మీ వంతుగా మీ పెద్ద మనసుతో మీకు తోచినంత సహాయం చేయగలరని వేడుకుంటున్నాను, కట్టెకోల సుధాకర్ రాయికల్ పట్టణం నా యొక్క ఫోన్ పే నెంబర్ +91 9618325316



### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి సద్వినియోగం చేసుకోండి -కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు వినతిపత్రాలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.



### సోమవారం ఎంపీడీవో కార్యాలయం లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మీటింగ్:కల్హేర్ ఎంపీడీఓ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిది**
**. సెప్టెంబర్ 0రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖే నియోజకవర్గం కల్లేరు మండలం ప్రాదేశిక ఎన్నికల జాబితా, పోలింగ్ కేంద్రాల సవరణ నేపథ్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేశ్ బాబు తెలిపారు. ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను గ్రామ పంచాయితీల్లో ప్రచురించాలని, అభ్యంతరాలు ఉంటే రేపటిలోగా రాత పూర్వకంగా దరఖాస్తు ఇవ్వాలని



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారికి క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్,కంగ్టి,నిజాంపేట్, నగల్ గిద్ద,మనూర్,కల్హేర్ మండలాలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరల వరకు సమయం పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే గారు అన్నారు.మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారుపేదలకు కడుపునిండా అన్నం పెరట్టాలన్న ఉద్దేశతో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూన్నామని అలాగే 10 సంవత్సర కాలం నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారి కలలను నిజం చేసి తన రేషన్ కార్డులను అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో గుప్త నిధుల తవ్వకాలు కలకలం

### ఐదు గురిని పట్టుకున్న పోలీసులు - ఇద్దరు పరార్

**బషీరాబాద్ సెప్టెంబర్ 07 (ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ మండల కేంద్రంలో మజీద్ సమీపంలో గిర్నీ భవనం లో పట్టపగలు గుప్త నిధుల తవ్వకాలు ఏడు గురితో కలిసి కొనసాగించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎసై నౌమన్ అలీ అక్కడికి వెళ్లి చుడగా గుప్త నిధుల తవ్వకాలు జరుపుతున్న ఏడు గురిని పట్టుకోవడానికి ప్రయత్నించగా ఐదు గురు ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. మరో ఇద్దరు పరారి అయ్యారు. సీఐ నాగేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా ఇందిరా నగర్ పాఠశాల కు చెందిన దొంతి సతీష్ ఎంపిక "సన్మానం "

**రాయికల్ రురల్ సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండల కేంద్రమైన ఇందిరానగర్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా దొంతిసతీష్ ఏంపికయ్యారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి భవనంలో నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. రాయికల్ మున్సిపాలిటీ ఎంపీపీఎస్ రాయికల్ ఇందిరానగర్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దొంతి సతీష్ స్ జి టీ గారు 14 సంవత్సరాలుగా చేస్తున్న వినూత్న బోధనా పద్ధతులు, పప్పెట్స్ ద్వారా బోధన మరియు విద్యార్థుల కోసం తయారు చేసిన ఆంగ్ల కథాకార్డుల వలన రాయికల్ మండలం నుంచి జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము శ్రీ దొంతి సతీష్ ను ఘనంగా సన్మానించారు.




## జగిత్యాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్మయిల్ అంజిరెడ్డికి, తపస్ నరేందర్ రావు కు ఘన సన్మానం భగవద్గీత ప్రదానం...

**రాయికల్ రురల్ సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
ఉపాధ్యాయ దినోత్సవ అవార్డుల ప్రదానోత్సవానికి అతిధిగా జిల్లాకు వచ్చిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్మయిల్ అంజిరెడ్డి కి, ఈ నెల ఉద్యోగ విరమణ చేయనున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు అయిలేని నరేందర్ రావ్ లకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అభినందనలు తెలియజేస్తూ ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రధానం చేసారు. ఉపాధ్యాయుల సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకపోవడంతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినిపెల్లి ఆనంద రావు, తెలంగాణ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు అడ్లగట్ట గంగాధర్, జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు, గడ్డం మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రమేష్, వసంతరావు, రజనీకాంత్, కట్ట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి నాలుగో స్థానంలో నిలిచిన ఊట్పల్లి వాలీబాల్ టీం

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఊటుపల్లి గ్రామానికి చెందిన యువకులు తెలంగాణ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ఈషా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హైదరాబాద్ లో నిర్వహించిన టోర్నమెంట్లో 20 వాలీబాల్ టీములు పాల్గొనడం జరిగింది. నువ్వా.మీ నేనా అన్న హెూరా హెూరుగ సాగిన ఈ మ్యాచ్లో ఒకటే పాయింట్ తో మ్యాచ్ ను చేజార్చుకోవడం జరిగింది. ఈ టోర్నమెంట్లో ఊటుపల్లి జట్టు రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకుంది. మారుమూల గ్రామానికి చెందిన ఈ టీం జిల్లా స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ అనేక బహుమతులను గెలుపొందడం జరిగింది. ఊటుపల్లి గ్రామానికి చెందిన కోచ్ పిఈటి మరియు గౌతమ్ మోడల్ స్కూల్ కోరుట్ల పిఈటి ముదాం ప్రవీణ్, సాగర్ పిఈటి కల్వకోట తెలిపారు. దీంట్లో గెలుపొందిన సందర్భంగా నాలుగవ స్థానంగా నిలిచిన టీం కి సర్టిఫికెట్స్, షీల్డ్ దానితో పాటు నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది. హైదరాబాదులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారంలో ఈషా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఊటుపల్లి టీం రాష్ట్రస్థాయిలో గెలుపొందడం చాలా ఆనందంగా ఉందని అభినందిస్తూ గ్రామస్తులు, యువకులు సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు అందరూ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సాగర్, నవీన్ ,ప్రశాంత్, ప్రమోద్,జీవన్, అజయ్, ప్రదీప్, రమేష్, వినయ్, లక్ష్మీపతి, బలిమ్, తదితరులు పాల్గొన్నారు.




## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వడ్డేపల్లి శ్రీనివాస్ కి ఘనంగా సన్మా నం



**మెట్ పల్లి:- ప్రతినిధి: సెప్టెంబర్ 7, రిపబ్లిక్ న్యూస్:** బీజేపీ, జగిత్యాల జిల్లా ప్రధానకార్యదర్శి,, జిల్లా బీజేపీ దిశా కమిటీ సభ్యులు గా ఎన్నికైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వకీల్ సాబ్ శ్రీ వడ్డేపల్లి శ్రీనివాసన్ ని సన్మానించిన 9%ష్ట్ర% వార్డ్ పద్మశాలి సంఘ అధ్యక్షులు కొండా రాజగంగారాం, ఏడెల్లి ప్రసాద్, క్యాషియర్ రమేష్, బోగ దత్తాద్రి, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది..

# ఎమ్మెల్యే అమిలినేని ఫ్లెక్సీ వివాదం

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగరంలో కళ్యాణ్ దుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఫ్లెక్సీ ని మునిసిపల్ సిబ్బంది ఆదివారం సాయంత్రం రోడ్డుకు అడ్డంగా ఉందనే నెపంతో తొలగించడం జరిగింది. దీంతో టిడిపి శ్రేణులు వాగ్వాదానికి దిగారు. అయితే అనంతపురం టౌన్ ప్లానింగ్ అధికారి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది తొలగించినట్లు తెలుస్తోంది. దీంతో రాంనగర్ నలంద కాలేజ్ సర్కిల్ లో ఉన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఫ్లెక్సీ ని తొలగించడంతో ఒక్కసారిగా టిడిపి శ్రేణులు మున్సిపల్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారిపై మండిపడ్డారు. మున్సిపల్ అధికారులతో పాటు వాహనాన్ని టిడిపి శ్రేణులు అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు తీసుకుపోయినట్లు తెలుస్తోంది. ఈనెల 10న అనంతపురంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్ రాష్ట్ర సభ జరగనున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం రాంనగర్ నలంద సర్కిల్ లో ఫ్లెక్సీల వివాదం నెలకొంది. సాధారణ రోజులలో మున్సిపల్ సిబ్బంది రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఫ్లెక్సీలను టౌన్ ప్లానింగ్ అధికారుల మేరకు తొలగిస్తుంటారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం రాష్ట్రవ్యాప్త సభ జరగబోయే నేపథ్యంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా టిడిపి శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు ఒకసారిగా టౌన్ ప్లానింగ్ అధికారిని తోటి సిబ్బందిపై మండిపడ్డారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాల నేపథ్యంలో అనంతపురంలో మొదటిసారిగా జరిగే భారీ బహిరంగ సభను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు , ప్రజా ప్రతినిధుల భారీ ఏర్పాట్లు నేపథ్యంలో ఫ్లెక్సీ తొలగించడం వివాదాస్పదంగా మారింది.

ఏది ఏమైనప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సాధారణ రోజులలో ఫ్లెక్సీలను తొలగించడం సర్వసాధారణమే. అయితే రాష్ట్రవ్యాప్త సభ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ప్రజా ప్రతినిధుల నేపథ్యంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ భారీ బహిరంగ సభ బుధవారం జరిగే ఈ సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు , సిబ్బంది ఫ్లెక్సీలను ఉద్దేశం పూర్వకంగా తీసేయడంలో ఆంతర్యమేమి. ఇంత పకడ్బందీగా అమిలినేని సురేంద్రబాబు ఫ్లెక్సీను తొలగించడం ఎంతవరకు సమంజసం. సాధారణ రోజులలో మున్సిపల్ సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించడం సర్వసాధారణమే అయితే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఫ్లెక్సీ తొలగించడం టిడిపి శ్రేణులలో చర్చనీయాంసంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలు గడిచిన అనంతరం తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి దిగ్విజయంగా అమలైన నేపథ్యంలో బుధవారం జరగబోయే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కూటమి శ్రేణులు విస్తృతంగా కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో అమిలినేని సురేంద్రబాబు ఫ్లెక్సీ వివాదంగా మారడంతో కూటమి శ్రేణుల్లో అగ్గి రాసుకుంది.



ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఫ్లెక్సీ తొలగించి తిరిగి అదే ప్లేస్ లో ఏర్పాటు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

## టౌన్ ప్లానింగ్ అధికారుల అత్యుత్సాహం

### పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ విరిగిందా విరగగొట్టారా

**అనంతపురం నగరంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ విరిగిందా విరగగొట్టారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన సందర్భంగా విజయవంతమైన కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో బుధవారం జరగనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో ఫ్లెక్సీ వివాదం నెలకొంది. టౌన్ ప్లానింగ్ అధికారి, తోటి సిబ్బందితో ఫ్లెక్సీలను తొలగించడమే ఇందుకు కారణం అయింది. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ విరిగి పడిపోవడంతో పవన్ కళ్యాణ్ అభిమానులు కూటమి ప్రభుత్వ శ్రేణులు మండిపడుతున్నారు.**

టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే అమిలినేని ఫ్లెక్సీలు తొలగించి తిరిగి అదే స్థలంలో కట్టడం జరిగింది. కూటమి ప్రభావం ఏర్పడిన తర్వాత నగరంలో భారీ బహిరంగ సభ నేపథ్యంలో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా కూటమి ప్రభుత్వ ఫ్లెక్సీలను తొలగించడం ఎంతవరకు సమంజసం. అంతేకాకుండా నలంద డిగ్రీ కాలేజ్ సర్కిల్ లో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ విరిగిందా, విరగకొట్టారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది.

### భారీ బహిరంగ సభ నేపథ్యంలో ఫ్లెక్సీ వివాదం

కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడచిన అనంతరం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సక్సెస్ సాధించిన తర్వాత రాష్ట్రవ్యాప్త భారీ బహిరంగ సభను బుధవారం నిర్వహించనున్నారు.



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ విరిగిందా విరగగొట్టారా

అయితే ఈ నేపథ్యంలో మునిసిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి తోటి సిబ్బందితో అమలులేని సురేంద్రబాబు ఫ్లెక్సీలను తొలగించడం కూటమి ప్రభుత్వ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనప్పటికీ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బందితో కలిసి ఫ్లెక్సీను తొలగించి తిరిగి అదే ప్లేస్ లో కట్టడం జరిగింది. తొలగించడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది వివిధ కారణాలు తెలుపుతూ, పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. ఉద్రేకులైన కూటమి ప్రభుత్వ శ్రేణులు కార్పొరేషన్ జీపును అధికారులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గరకు తీసుకెళ్లినట్లు సమాచారం. ఫ్లెక్సీలను తొలగించడం వెనుక ఎవరున్నారు. తొలగించాల్సిన అవసరం ఏముంది. ఉద్దేశపూర్వకంగా తొలగించడంలో అధికారుల వైఖరి ఏమి. కూటమి ప్రభుత్వం లక్షలాది మందితో రాష్ట్రవ్యాప్త సభను జరుగుతున్న నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం, వివాదాస్పదంగా మారడం కార్పొరేషన్ అధికారులు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి.

### ప్రభుత్వంలో ఉండి కూడా అధికారులు తొలగించడం కరెక్టేనా

అనంతపురం నడిబొట్టున ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఫ్లెక్సీలను తొలగించడం కరెక్టేనా.. ఏ రోజు లేని అతిత్సాహాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బందితో కలిసి చేయడం ఎంతవరకు సమంజసం.

కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్త మహాసభను ఇంద్రప్రస్థ గ్రాండ్ లో గొప్పగా జరుగునున్న నేపథ్యంలో ఈ సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు వివిధ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా రాంనగర్ లోని నలంద కాలేజ్ సర్కిల్ లో కూటమి శ్రేణులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది తొలగించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. అంటే కూటమి నాయకులు ఫ్లెక్సీలను అభిమానంతో ఏర్పాటు చేయడం తప్పిదమా... రాష్ట్రవ్యాప్త సభ జరుగుతుంటే అధికారులు ఎందుకు ఉల్లిక్కన పడుతున్నారు. ఫ్లెక్సీలను తొలగించాల్సిన అవసరం ఏముంది. ఫ్లెక్సీలను తొలగించమని అధికారులకు ఎవరు చెప్పారు. ఎవరి ప్రయోజనాల కోసం ఫ్లెక్సీలను తొలగించారు. ఎన్నడూ లేని అత్యుత్సాహం ఈరోజే కనపరిచారు.

### అర్బన్ ఎమ్మెల్యే సారు - చూడరా టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు

అనంతపురం నగరంలో బుధవారం జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం ఏర్పాట్లలో అర్బన్ ఎమ్మెల్యే బిజీ బిజీగా ఉన్నారు. వీటిని ఆసరా తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఫ్లెక్సీలను తొలగించడం కరెక్టేనా. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలతో ఆదివారం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ బిజీగా ఉన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఫ్లెక్సీ ను తొలగిస్తుంటే కూటమి శ్రేణులు అధికారులపై మండిపడ్డారు. ఎవరి ప్రోత్బల్యంతో ఫ్లెక్సీలను తొలగించారు. ఎవరి ప్రోత్బల్యంతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించారు. ఫ్లెక్సీలను తొలగించాల్సిన అవసరం ఏముందని అధికారుల ను సైతం తప్పు పట్టారు. అధికారులు ఎవరి పనులు వారు సక్రమంగా నిర్వర్తించాల్సి ఉండగా విధులను అతిక్రమించి ఫ్లెక్సీలను తొలగించడం కరెక్ట్ కాదని టిడిపి శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

## కుటుంబ కలహాల మనోవేదనతో

# వృద్ధ దంపతుల ఆత్మహత్య

### గ్రామంలో విషాద ఛాయలు

**యాలాల సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**

యాలాల మండలంలోని రాస్నం గ్రామం కుటుంబ కలహాలతో మనోవేదనకు గురై వృద్ధ దంపతుల ఆత్మహత్య చేస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘట ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రాథమిక సమాచారం మేరకు. రాస్నం గ్రామానికి చెందిన మంచన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి(60), భాగ్యమ్మ(55) దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు కరణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డిలు ఉన్నారు. కుమారులకు ఇద్దరికి పెళ్లిల్లు కాలేదు. వీరికి 5ఎకరాల భూమి ఉంది, కొన్ని నెలల క్రితం 2 ఎకరాల భూమిని అమ్మేశారు. ఇందులో కొంత డబ్బు నుంచి పెద్ద కుమారుడు వేరే ఊళ్లో చిన్న వ్యాపారం చేసుకుంటున్నాడు.



చిన్న కుమారుడు తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు. కుటుంబంలో గొడవలు జరుగుతుండేవని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ గొడవల వల్ల మనస్థాపం చెంది ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా శనివారం రాత్రి కూడా ఇంట్లో గొడవ జరిగినట్లు సమాచారం. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి ఉరేసుకుని ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడగా.. అతని భార్య సమీపంలోని కాలువలో దూకి ఆత్మహత్య చేసుకోగా అది వెలుగులోకి వచ్చింది. ఇది ఇలా ఉంటే శ్రీనివాస్ రెడ్డి తండ్రి భీంరెడ్డి పూర్వంలో ఉమ్మడి రాస్నం గ్రామానికి సర్పంచుగా పనిచేసినట్లు, శ్రీనివాస్ రెడ్డి కూడా అదే ఉమ్మడి రాస్నం గ్రామానికి ఉపసర్పంచుగా పనిచేశారని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు. ఇంత మంచిగా బతికిన దంపతులు ఆత్మహత్యకు పాలపడడం గ్రామంలో అందరికీ కలత చేసేవిధంగా చేసింది.

. ఈసంఘటన గ్రామంలో తీవ్ర విషాధం నింపింది. మరోవైపు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం దంపతులను తాండూరు ఆసుపత్రికి తరలించారు.

## మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన నంద్యాల ట్రాఫిక్ పోలీసులు

**25 మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టివేత, 1,25,000/- జరిమాన**

**తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని పోలీసుల విజ్ఞప్తి**

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక సామాజిక డ్రైవ్ నిర్వహించబడింది. డ్రైవ్ సందర్భంగా 25 మంది మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించబడింది. మైనర్లకు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, రోడ్డు సేఫ్టీ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించబడింది. ప్రతి కేసుపై రూ.5000 మొత్తం 1,25,000 జరిమానా విధించబడింది. తల్లిదండ్రులకు పిల్లలపై మరింత పర్యవేక్షణ చేయాలని, చట్టాన్ని ఉల్లంఘిస్తే భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, దానిని నివారించవలసిన అవసరం ఉందని బలమైన సందేశం చేరింది.

## రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**





**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## అవుకు రిజర్వాయర్ వద్ద గుర్తుతెలియని మృతదేహం

**అవుకు సెప్టెంబర్ 07 రిపబ్లిక్ (న్యూస్)**

అవుకు మండలం చిన్న చెరువు రిజర్వాయర్లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్టు ఎస్ఐ రాజారెడ్డి. తెలిపిన వివరాల మేరకు సుమారు 47 సంవత్సరాల వ్యక్తి యొక్క మృతదేహం అవుకు రిజర్వాయర్ కట్ట వద్ద కనిపించడంతో గమనించిన స్థానికులు వీఆర్వో మల్లికార్జున్ రెడ్డికి తెలపడం జరిగింది. ఈ విషయాన్ని వీఆర్వో పోలీసులకు సమాచారం అందజేయడంతో విఆర్వోలతో కలిసి పోలీస్ సిబ్బంది తో వెళ్లి మృతదేహాన్ని బయటకు తీయడం జరిగింది. వ్యక్తి యొక్క మృతదేహం ముందు వికలాంగుడిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అవుకు పోలీస్ స్టేషన్ నందు గుర్తుతెలియని వ్యక్తిని కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిసిన యెడల పోలీసు వారి 9121101125 నెంబర్కు ఫోన్ చేయవలసిందిగా ఎస్ఐ తెలిపారు.



# పిచ్చికుక్క స్వైర విహారం...
# 5 మందిపై దాడి



**అవుకు రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 07**నంద్యాల జిల్లా అవుకు మండలం కాశిపురం , సుంకేసుల , ఆకుమల్లలలో పిచ్చికుక్క సైర విహారం చేసున్నాయి. పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి తీవ్రంగా పడ్డారు.దీంతో బాధితులు కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు కాశిపురం ప్రభుత్వ పాఠశాల వద్ద శాంతయ్య , కళావతి , జగదీష్ రెడ్డి ముగ్గురి పై , సుంకేసుల లో బుల్లబ్బాయి పై ఆకుమల్ల లో దస్తగిరి పై పిచ్చికుక్క దాడి చేసినట్టు బాధితులు వెల్లడించారు.పిచ్చికుక్క దాడి విషయం తెలుసుకొని ఆకుమల్ల లో పిచ్చి కుక్కను చంపిన గ్రామస్తులుకుక్కల బెడద అధికంగా ఉందని, ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నంద్యాలలో సెప్టెంబర్ 13 , 14వ తేదీలలో
# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

**- పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయస్థాయి కి ఎంపిక**

**రాపిడ్ అండ్ బ్లిట్జ్ ప్రత్యేక విభాగాలలో (ఏ వయసు వారైనా పాల్గొనవచ్చు)పోటీలు నిర్వహణ.**


వివరాలను వెల్లడిస్తున్న రామసుబ్బారెడ్డి, డాక్టర్ జి రవికృష్ణ

**నంద్యాల , సెప్టెంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలో సెప్టెంబర్ నెల 13వ, 14వ తేదీలలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం మరియు ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ నిర్వహణలో జాతీయస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టు ఎంపిక కోసం శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి రాపిడ్ అండ్ బ్లిట్జ్ వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ కార్యదర్శి జి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ డైరెక్టర్ ఎంపీ రాజేష్ లు తెలిపారు. ఈ పోటీలు కుమారి ముని నాగలక్ష్మి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నామని క్రీడాకారుల భోజనం వసతి మరియు మెమొంటో లను ముని నాగలక్ష్మి అన్న, బేతంచర్ల పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ ఎం పీ రాజేష్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి వివిధ జిల్లాల క్రీడాకారులు హాజరవుతున్నారు.ఈ నెల 9 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవలని వారు తెలిపారు.ఇతర వివరాలకు9010451585 పై నెంబర్కు సంప్రదించాలన్నారు.

## అలరించిన మాతృభూమికి కళార్చన
# దేశ భక్తి గీతాల బృంద నృత్యాలు.





**నంద్యాల , సెప్టెంబర్ 07,(ప్రజా రిపబ్లిక్):**
కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ , సంయుక్త నిర్వహణలో ఈనెల 1వ తేదీ నుండి జరుగుతున్న మాతృభూమికి కళార్చన పోటీలలో ఆదివారం ఆధునిక నృత్యాల పోటీలు, దేశభక్తి బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు.కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్,శ్రీమన్నారాయణ, నటరాజు విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో ఆదివారం నృత్య ఉత్సవాల్ని ప్రారంభించారు.
ప్రత్యేకమైన ఆకర్షణీయమైన రంగురంగుల దుస్తులలో,



చక్కటి హావభావాలతో, వేగవంతమైన ఆధునిక సంగీతానికి అనుగుణంగా చేసిన నృత్య విన్యాసాలతో బాలల ప్రతిభ అధిక సంఖ్యలో హాజరైన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**ఉత్తేజం కలిగించిన దేశభక్తి బృంద నృత్యాలు.**

ఆదివారం సాయంత్రం దేశభక్తి బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. ఉత్తేజ పూరితమైన దేశభక్తి గీతాలకు ప్రదర్శించిన నృత్యాలు తిలకించిన ప్రేక్షకులను ఉద్వేగ భరితం చేసాయి .

**ఉద్వేగ పూరిత ఏకపాత్రాభినయాలు:** బాలలు చత్రపతి శివాజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ ఏకపాత్రాభినయాలతో ఆహుతుల్ని తమ నటనా చాతుర్యంతో అలరించారు.ఈ పోటీలకు విజయవాడకు చెందిన శ్రీమన్నారాయణ న్యాయ నిర్ణేత గా వ్యవహరించారు. ఈ పోటీలను కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ , కార్యనిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, అన్నెం శ్రీనివాసరెడ్డి,రంగనాథ్ కార్యవర్గ సభ్యులు డి.సీ.పీ. శర్మ, వి.వి. శివరామిరెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నిర్వాహకులు మజీద్,మధు, వెంకటేశ్వర్లు సూర్య ఇస్మాయిల్ పర్యవేక్షించారు.

**సోమ వారం నిర్వహించే పోటీలు:** సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో ఉదయం సంస్కృత శ్లోకాల పోటీలు, మధ్యాహ్నం జూనియర్, సీనియర్ విభాగాలలో తెలుగు కవిత గానం పోటీలు నిర్వహిస్తారు

# ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారు..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**.. ఎన్ని కుట్రలు పన్నినా వైసీపీని ప్రజలు నమ్మరు**

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి ధరల విషయంలో వైసీపీ వైఖరిని ఖండిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం క్వింటం ఉల్లిని రూ.1200 కొనుగోలు చేస్తుందని ఇదివరకే సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లు గుర్తు చేశారు. అయినప్పటికీ వైసీపీ నేతలు ఈ విషయంలో రాజకీయం చేస్తున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులకు నష్టం లేకుండా చూసుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నట్లు



పేర్కొన్నారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధిరాలేదన్నారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ, మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ఇది చూసి తట్టుకోలేని వైసీపీ నాయకులు ప్రతి విషయాన్ని రాజకీయం చేసేందుకు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 5 ఏళ్లు రైతులను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఏపని లేకుండా కేవలం రైతులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉల్లి సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. వైసీపీ అంటే డ్రామా.. డ్రామా అంటే వైసీపీ అని ఆయన ఎద్దేవా చేశారు. ఎలాంటి సమస్య లేకున్నా ఏదో ఉన్నట్టు సృష్టించడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. పేపర్ ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలు గమనిస్తూ ఉన్నారన్నారు.

# ఉల్లి రైతులు ఆందోళన చెందనవసరం లేదు

**మార్కెట్ యార్డ్ కు వచ్చిన ఉల్లి రైతులకు రూ.1200 ల మద్దతు ధర లభిస్తుంది**

**ట్రేడర్లు రూ.12 ల కంటే తక్కువకు కొనుగోలు చేస్తే, రూ.12 లలో మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం రైతుల అకౌంట్లకు జమ చేస్తుంది**

**ఫేక్ ప్రచారాలు, వదంతులను నమ్మకండి**

**జిల్లాలో యూరియా కొరత లేదు..రైతులు ఆందోళన చెందవద్దు**

**సమస్యల పరిష్కారం కోసమే "పల్లెకు పోదాం"**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 07 ( రిపబ్లిక్ న్యూస్)**
ఉల్లి రైతులు ఆందోళన చెందనవసరం లేదని, మార్కెట్ యార్డ్ కు వచ్చిన ఉల్లి రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 ల మద్దతు ధర ఇస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు..
ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో యూరియా సరఫరా, ఉల్లి కొనుగోలు, పల్లెకు పోదాం అంశాల పై జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు..
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం దాదాపు 31 వేల ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారన్నారు..దాదాపు 1.50 లక్షల టన్నుల ఉల్లి పంట దిగుబడి వస్తుందన్నారు.... ఇప్పటికీ మార్క్ ఫెడ్,మార్కెట్ యార్డు ల ద్వారా 11 వేల 174 టన్నుల ఉల్లిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మద్దతు ధర టన్ను ఉల్లికి 1200 రూపాయలను ప్రకటించడం జరిగిందన్నారు..మూడవ తేదీ వరకు మార్క్ ఫెడ్ ద్వారా ఇప్పటికీ 1226 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నిన్న ఒక్క రోజే 1600 టన్నుల ఉల్లి వచ్చిందన్నారు.. 5 రోజుల్లో వచ్చినంత ఉల్లి కేవలం నిన్న ఒక రోజులోనే వచ్చిందన్నారు.. అందులో 800 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేయడం జరిగిందని, మిగిలిన ఉల్లిని కూడా కొనుగోలు చేస్తామన్నారు... టెండర్ ప్రక్రియ యధావిధిగా జరుగుతుందని, టెండర్ లో 12 రూపాయలు కంటే తక్కువ ధర వస్తే, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం ద్వారా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఎట్టి పరిస్థితుల్లో ఉల్లి రైతులకు అన్యాయం జరగకుండా కిలోకు కనీస గిట్టుబాటు ధర 12 రూపాయలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోన్దన్నారు.. రైతులు ఉల్లిని తీసుకొని వచ్చే సమయంలో ఉల్లిని ఆరబెట్టి తీసుకొని రావాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. అలా అని కోత రాకముందే పంటను కోసి తీసుకొని రావద్దని కలెక్టర్ సూచించారు.. ఖరీఫ్ సీజన్ లో ఉల్లి పంట వేసిన ప్రతి రైతుకు క్వింటాల్ కి 1200 రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.. బయట చేస్తున్న ఫేక్ ప్రచారాలు, వదంతులను నమ్మవద్దని కలెక్టర్ రైతులకు సూచించారు..యూరియా డైవర్షన్ కు సంబంధించి 5 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయడం జరిగిందని, 6%ూా% కి సంబంధించి 13 కేసులు నమోదు, 3 లైసెన్సు లు సస్పెండ్ చేయడం జరిగిందని, 4 షో కాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని, అదే విధంగా కోటి 5 లక్షల విలువ కలిగిన 402 మెట్రిక్ టన్నుల యూరియా ను సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు..అధికారులు 172 యూరియా ను విక్రయించే ఔట్లెట్ లను తనిఖీ చేశారని, అలాగే ప్రైవేట్ షాపుల్లో విఆర్ఓ లేదా విఏఏ ల ద్వారా విక్రయాలను పరిశీలించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు .70 శాతం ప్రభుత్వం ద్వారా అనగా రైతు సేవా కేంద్రాలు, %ూాజూా% ద్వారా 30 శాతం మాత్రమే ప్రైవేట్ డీలర్ల దగ్గర యూరియా ఉంచుతున్నామని కలెక్టర్ తెలిపారు. యూరియా లభ్యత, ఉల్లి కొనుగోళ్లు, నానో యూరియా వాడకం పై వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో పల్లెకు పోదాం అనే వినూత్న కార్యక్రమాన్ని నిన్నటి నుండి ప్రారంభించడం జరిగిందన్నారు.. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా 80 మంది ప్రత్యేక అధికారులను గుర్తించి నియమించి, వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు... సంబంధిత అధికారులు గ్రామం మొత్తం తిరిగి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అక్కడే పరిష్కరిస్తారన్నారు...పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లు, హాస్పిటల్స్, హాస్టల్స్, రైతు సేవా కేంద్రాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు తదితర ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేయడం, అలాగే పారిశుధ్యం,రోడ్లు, నీటి సరఫరా, ఇళ్ళ నిర్మాణాలు తదితర అంశాలను కూడా పరిశీలించి, నిర్దేశించిన ప్రొఫార్మా లో పొందుపరచి ఆన్లైన్ పోర్టల్ లో అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు..ఏ శాఖకు సంబంధించిన సమస్యను ఆ శాఖల లాగిన్ లకు పంపించు సంబంధిత హెచ్ ఓ డి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు..సమస్యలను ఆర్థిక, ఆర్థికేతర సమస్యలుగా విభజించడం జరిగిందన్నారు.. ఆర్థిక సమస్యలకు సంబంధించి ఏ పథకం కింద అర్హత ఉంటే ఆ పథకం కింద చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా 6 నెలల్లో జిల్లాలో ఉన్న అన్ని గ్రామాల తనిఖీలు పూర్తవుతాయన్నారు... కేవలం నిన్నటి రోజున దాదాపు 25 సమస్యలు పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు యూరియా అమ్మే వారిని, అదే విధంగా తెలంగాణ, కర్ణాటక సరిహద్దులకు అక్రమంగా సరఫరా చేసే వారి పై 5 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.. అన్ని బార్డర్ చెక్పోస్టుల వద్ద పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్, విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులతో చెక్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు... విజిలెన్స్ డిపార్ట్మెంట్ తో కలిసి జాయింట్ రైడ్ లు కూడా నిర్వహిస్తున్నామన్నారు.. ఉల్లిని ప్రభుత్వం ప్రకటించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతోందని, తప్పుడు సమాచారాన్ని వ్యాపింపచేస్తున్నారని, అలాంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎస్పీ సూచించారు..రైతులకు ఏమైనా

## రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో జిల్లాకు మూడవ స్థానం

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ ౭ ( రిపబ్లిక్ న్యూస్)**
ద్వారక తిరుమల వేదికగా గత రెండు రోజులుగా నిర్వహించిన 50వ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో కర్నూలు జిల్లా జట్టు 25 పాయింట్ తో మూడవ స్థానంలో నిలిచినట్లు రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యోగా క్రీడాకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.యోగాంధ్రప్రదేశ్ స్ఫూర్తితో కర్నూలు జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం నిలవడం గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షులు అవినాష్ శెట్టి, కార్యదర్శి మునిస్వామి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, శశిధర్,సాయి కృష్ణ లు హర్షం వ్యక్తం చేశారు.

## శక్తి టీం బృందం ,టైక్వాండో అసోసియేషన్ సభ్యులతో కలిసి సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణా తరగతులు నిర్వహణ

**మహిళలలో ఆత్మవిశ్వాసం నింపేందుకే శిక్షణా తరగతులు ఏర్పాటు**

**సుమారు 80 విద్యార్థినులకు శిక్షణ - ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్**





**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** శక్తి కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్, శక్తి బృందం, తైక్వాండో అసోసియేషన్‌తో కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 15 రోజులపాటు మహిళా విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ శిక్షణలో సుమారు 80 మంది విద్యార్థినులు పాల్గొని, తైక్వాండో ప్రాథమిక పద్ధతులను నేర్చుకున్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేయబడింది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్‌పి కె. ప్రమోద్ మాట్లాడుతూ "ప్రతి అమ్మాయి తప్పనిసరిగా నేర్చుకోవలసిన విద్య, సెల్ఫ్ డిఫెన్స్ అని ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో వారిని వారే రక్షించుకునే ధైర్యాన్ని ఇస్తుంది" అని పేర్కొన్నారు. తైక్వాండో ట్రైనర్ చంద్రమౌళి విద్యార్థినులకు ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు, దాడుల వంటి సందర్భాల్లో తక్షణ ప్రతిస్పందన ఎలా ఉండాలో ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం మహిళల్లో శక్తిని పెంపొందించడం, వారి భద్రత పట్ల అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టౌన్ సీఐ యుగంధర్, ఎస్ఐ నగీనా, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పిర్దోస్ పాల్గొని విద్యార్థినులను ఉత్సాహపరిచారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com